ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 28.06.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజ్యాంగ పీఠిక రాజ్యాంగానికి ఆత్మ వంటిదని దానిని మార్చడానికి వీలులేదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు.
2. మన దేశంలో ఐదు సంవత్సరాల లోపు శిశు మరణాల భౌగోళిక రేటు కంటే ఎక్కువగా 78 శాతం మేర తగ్గించగలిగిందని ఐక్య రాజ్య సమితి అంతర్ సంస్థ శిశు మరణ అధ్యయన బృందం తెలియచేసింది.
3. ఉక్రెయిన్ దేశంతో శాంతి చర్చలు జరపడానికి మాస్కో సిద్ధంగా ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

----------------------------

**VP-PREAMBLE:**

రాజ్యాంగ పీఠిక రాజ్యాంగానికి ఆత్మ వంటిదని దానిని మార్చడానికి వీలులేదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. భారత్ మినహా ప్రపంచంలో ఏ రాజ్యాంగ పీఠికను మార్పులు చేయలేదని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన పీఠిక ఆధారంగానే రాజ్యాంగాన్ని విస్తరించారని అయితే దేశంలో అత్యవసర కాలంలో ప్రజలు బానిసలుగా ఉన్న సమయంలో రాజ్యాంగంలో మార్పులు చేశారని ఆయన అన్నారు.

**------------ బైట్ ఉప రాష్ట్రపతి -----------**

పీఠికలో సామ్యవాద లౌకికవాద సమగ్రత పదాలను అదనంగా చేర్చడం రాజ్యాంగ రూపకర్తల ఆశయాలను వమ్ము చేసిందని ఆయన అన్నారు.

**NSD**

------------------------

**MORTATLITY RATE**

మన దేశంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లల మరణాల రేటు 78% మేరకు తగ్గింది. భౌగోళికంగా ఉన్న 61% తగ్గుదలను మించి మనదేశంలో 78% మేరకు ఈ మరణాలు తగ్గాయని యునైటెడ్ నేషన్స్ అంతర్ సంస్థ శిశు మరణ అధ్యయన బృందం తెలియచేసింది. 2024 నివేదిక ప్రకారం మనదేశంలో నవజాత శిశువుల మరణాల రేటు కూడా 70% మేరకు తగ్గిందని, భౌగోళికంగా ఇది 54% ఉందని వెల్లడించారు. టీకా కరణ కార్యక్రమాన్ని విస్తరించడం ద్వారా జనాభాలో ప్రతి వర్గాన్ని చేరుకునేందుకు భారత్ ఒక చురుకైన సమ్మిళితమైన విధానాన్ని అనుసరించి ముమ్మరమైన నిరంతరాయమైన విధానం ద్వారా మొత్తం జనాభాకు ఈ కార్యక్రమాన్ని విస్తరించిందని సంస్థ నివేదికలో తెలిపింది. మనదేశంలో ఎటువంటి టీకా పొందని పిల్లల నిష్పత్తి 2023లో మొత్తం జనాభాలో 0.1% కాగా 2024లో ఇది 0.06% శాతానికి తెలిపింది.

**NSD**

------------------------

**PUTIN- PEACE TALKS**

రష్యా, ఉక్రెయిన్ ల మధ్య డ్రోన్ దాడులు కొనసాగుతున్నప్పటికి ఉక్రెయిన్ తో శాంతి చర్చలు జరపడానికి మాస్కో సిద్ధంగా ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. బెలారస్ పర్యటన సందర్భంగా మిన్స్క్ లో మాట్లాడుతూ ఆయన కాల్పుల విరమణ నిబంధనలు ఎజెండాలో ఉండే అవకాశం ఉందని అధాకారులు సమావేశ సమయం గురించి చర్చలు జరుపుతున్నారని అన్నారు. ఇస్తాంబుల్ లో ఇంతకుముందుగా జరిగిన చర్చలు పురోగతి లేకుండా ముగిశాయి. ఇదిలా ఉండగా 363 రష్యన్ డ్రోన్లను 6 క్షిపణులను ఒక రాత్రిలో అడ్డుకున్నట్లు ఉక్రెయిన్ తెలిపింది. కాగా 39 ఉక్రెయిన్ డ్రోన్లను వివిధ ప్రాంతాలలో కూల్చివేశామని రష్యా పేర్కొంది.

**NSD**

-----------------------

**PM - SHUBHANSHU SHUKLA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న  గ్రూప్ కెప్టెన్ శుభాంషు శుక్లాతో సంభాషించారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న కెనడీ స్పేస్ సెంటర్ నుంచి భారత వ్యోమగామితో సహా నలుగురు వ్యోమగాములు ప్రయాణిస్తున్న ఆక్సియం 4 మిషన్ ఈ బుధవారం ప్రయోగించబడింది. 1984లో రాకేష్ శర్మ అంతరిక్ష ప్రయాణం చేసిన నాలుగు దశాబ్దాల తర్వాత అంతరిక్షంలోకు ప్రయాణించిన రెండవ వ్యోమగామి కెప్టెన్ శుభాంషు శుక్లా.

**NSD**

-----------------------

**ECI - SPECIAL INTENSIVE REVISION**

అన్ని రాజకీయ పార్టీల పూర్తి భాగస్వామ్యంతో ప్రతి ఓటరు అర్హతను ధృవీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ బీహార్ రాష్ట్రంలో ముమ్మరమైన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ విజయవంతంగా ప్రారంభించింది. ఇప్పటికే  77 వేల 800 మందికి పైగా బూత్ స్థాయి అధికారులు ఉండగా కొత్త పోలింగ్  స్టేషన్‌లకు దాదాపు 20 వేల 603 మంది అదనపు బూత్ లెవల్ అధికారులను నియమించింది. సవరణ సమయంలో లక్ష మందికి పైగా వాలంటీర్లు ఓటర్లకు ముఖ్యంగా వృద్ధులు, రోగులు, వికలాంగులు, పేదలు, ఇతర వర్గాలకు సహాయం చేస్తారు. పోల్ బాడీ కొత్త గణన ఫారమ్‌ల ముద్రణను ప్రారంభించి, ఆ రాష్ట్రంలోని  243 అసెంబ్లీ నియోజకవర్గాలలోని ఏడు కోట్ల 89 లక్షల మంది ఓటర్లకు ఇంటింటికి పంపిణీ ప్రారంభించింది. కొత్త గణన ఫారం ను భౌతికంగా పంపిణీ చేయటంతో పాటు ఆన్ లైన్ కూడా పూర్తి చేసేందుకు అందుబాటులో ఉంచారు.

**NSD**

-----------------------

**BREAK....**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

**GOVT RAW:**

సీనియర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ ను కేంద్ర ప్రభుత్వం రీసెర్చ్ అనాలసిస్ వింగ్ (రా) తదుపరి కార్యదర్శిగా రెండేళ్ల పాటు నియమించింది. 1989 బ్యాచ్ పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి అయినా పరాగ్ జైన్ రవి సింహ స్థానంలో ఈ బాధ్యతలు చేపడతారు. క్యాబినెట్ నియామకాల కమిటీ పరాగ్ జైన్ నియామకాన్ని ఆమోదించింది.

**NSD**

------------------------

**ED - ASSETS**

మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మహిరా ఇన్ ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ పై కేసుకు సంబంధించి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 557 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఈ ఆస్తులలో వివిధ కంపెనీలకు చెందిన 7 స్థిరాస్తులు ఫిక్స్ డ్ డిపాజిట్లకు చెందిన రసీదులు ఉన్నాయి. గురుగ్రామ్ పోలీసులు కంపెనీ మోసం, ఫోర్జరీ చేసిందని నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ధర్యాప్తు ప్రారంభించింది. వివిధ అభివృద్ధి పనులకు లైసెన్సులు పొందడం కోసం నకిలీ బ్యాంక్ హామీ పత్రాలను ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్లను సమర్పించారనే ఆరోపణలు ఉన్నాయి. నకిలీ ఇన్వాస్ ల ద్వారా నిర్మాణ ఖర్చులను పెంచి నిధులను కంపెనీ తన ఖాతాలోకి మళ్లించుకుందని ఈడీ ధర్యాప్తులో వెల్లడైంది.

**NSD**

------------------------

**PV**

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులు ఇతర నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ముఖ్యమంత్రి నరసింహారావు తైలవరణ చిత్రానికి పుష్పం కట్టించినట్లు అధికార ప్రకటన తెలియజేసింది. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇతర మంత్రులు ట్యాంక్బండ్ రోడ్డులో పివి జ్ఞానభూమిని సందర్శించి దివంగత నేతకు నివాళులర్పించారు భారతీయ జనతా పార్టీ ఎంపీ లక్ష్మణ్ మాజీ ఎమ్మెల్సీ ఎన్

రామచంద్రరావు బిజెపి ప్రతినిధి పివి నరసింహారావు మనవడు ఎన్.వి సుభాష్ కూడా మాజీ ప్రధానమంత్రి కి నివాళి అర్పించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం మాజీ ప్రధానమంత్రి విశిష్టతను గుర్తించి ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది అని గుర్తు చేశారు.

**DESK**

----------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 123వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

------------------------

**PAKISTAN ARMY ATTACK**

వాయువ్య పాకిస్తాన్ లో ఈ రోజు జరిగిన ఆత్మాహుతి దాడిలో 16 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా 29 మంది గాయపడ్డారు. వీరిలో 10 మంది సైనిక సిబ్బంది కాగా 19 మంది పౌరులు ఉన్నారు. ఈ పేలుడు కారణంగా రెండు ఇళ్ల పైకప్పులు కూలీ ఆరుగురు పిల్లలు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. పేలుడు పదార్థాలు నింపిన వాహనం మిలిట్రీ కాన్వాయ్ లోకి దూసుకొచ్చిన కారణంగా ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. పాకిస్తాన్, తాలిబన్ లతో అనుబంధంగా ఉన్న హఫీజ్ గుల్ బహదూర్ సాయుధ బృందం ఈ దాడికి పాల్పడినట్లు స్థానిక మీడియా తెలియజేసింది.

**NSD**

-----------------------

**GAZA-KILLED**

పాలస్తీనాలోని గాజాలో నిన్న రాత్రి నుంచి ఈ ఉదయం వరకు జరిగిన వైమానిక దాడులలో 49 మంది మరణించారు. మరణించిన వారిలో 12 మంది పాలస్తీనా స్టేడియం వద్ద ఆశ్రయం పొందుతుండగా 8 మంది స్థానిక అపార్ట్ మెంట్ లో ఉన్న వారని షైఫా ఆసుపత్రి బృందం తెలిపింది. 20 మృతదేహాలను నాసర్ ఆసుపత్రికి తరలించారు. ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఒక వారంలో కాల్పుల విరమణ ఒప్పందం వచ్చే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. దీనిపై చర్చల కోసం ఇజ్రాయెల్ వ్యూహాత్మక వ్యవహారాల మంత్రి రాన్ డెర్మర్ అమెరికా రాజధాని వాషింగ్టన్ కు వెళ్తారని భావిస్తున్నారు.

**NSD**

**------------------------**

**SUDAN-ATTACK**

సుడాన్ దేశ ఉత్తర డార్ఫర్ రాష్ట్ర రాజధాని ఈఎల్ ఫ్యాషర్ పై నిన్న ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ జరిపిన ఫిరంగి దాడిలో 13 మంది పౌరులు మరణించగా 21 మంది గాయపడ్డారు. తెల్లవారుజామున నివాస ప్రాంతాలలో పేలుళ్లు సంభవించాయని స్థానిక సంస్థలు తెలిపాయి. మహిళలు పిల్లలతో అనేక మంది గాయపడ్డారు. ఏప్రిల్ 2023 నుంచి కొనసాగుతున్న సుడాన్ యుద్ధంలో 10 వేల మందికి పైగా మరణించగా సుడాన్, ఇతర పొరుగు దేశాలలో లక్షలాది మంది నిర్వాసితులయ్యారు.

**NSD**

**------------------------**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------------

**TRIPTI** **EP-II**

**28-06-2025**

**GAZA-KILLED**

In Gaza, at least 49 people have been killed in Israeli airstrikes with attacks continuing since late last night into this morning. According to Shifa Hospital staff, 12 among the dead were sheltering near Palestine Stadium and eight in apartment buildings. Over 20 bodies were taken to Nasser Hospital. As the violence escalates, U.S. President Donald Trump said, a ceasefire agreement could come within a week. Israeli Minister for Strategic Affairs Ron Dermer is expected in Washington for talks. Now in its 21st month, the conflict continues to deepen Gaza's humanitarian crisis, with around 50 hostages still held by the Hamas since its October 2023 attack.

**GAURAV/NET/1652**

**TRIPTI EP-II**
**28-06-2025**

**PUTIN- PEACE TALKS**

Russian President Vladimir Putin has said, Moscow is ready for fresh direct peace talks with Ukraine, despite ongoing drone attacks by both sides. Speaking in Minsk during his visit to Belarus yesterday, Mr. Putin said, officials are discussing the timing of the potential meeting, with ceasefire terms likely on the agenda.

Earlier, previous rounds of talks in Istanbul ended without progress. On the other hand, Ukraine has reported to have intercepted most of 363 Russian drones and six missiles overnight. While Russia has claimed downing 39 Ukrainian drones across multiple regions.

**GAURAV/NET/1649**

**SANJIO EP-II**
**28-06-2025**

**SUDAN-ATTACK**

At least 13 civilians were killed and 21 injured after intense artillery shelling by the Rapid Support Forces (RSF) hit El Fasher, capital of North Darfur, yesterday. According to local resistance committees, explosions rocked residential neighborhoods early in the morning. Victims included

women and children, with many suffering severe injuries. The RSF has besieged El Fasher since May last year, cutting off vital supplies amid daily shelling and street battles with the Sudanese Armed Forces (SAF). Sudan's civil war, ongoing since April 2023, has killed tens of thousands people and displaced millions both internally and across neighboring countries.
**NET/GAURAV/1604 HRS**

**SANJIO EP-II**
**28-06-2025**

**PAKISTAN ARMY ATTACK**
At least 16 Pakistani soldiers were killed and 29 people were also injured, including 10 army personnel and 19 civilians, in a suicide attack in northwestern Pakistan today. According to police, the explosion also caused the roofs of two houses to collapse, injuring six children. The police said a suicide bomber rammed an explosive-laden vehicle into a military convoy. Local media reported that the attack was claimed by the suicide bomber wing of the Hafiz Gul Bahadur armed group, which is affiliated with the Pakistani Taliban.

**NET/GAURAV/1604 HRS**

**SANJIO EP-I**
**28.06.2025**
**ED - ASSETS**

Enforcement Directorate, ED has provisionally attached assets worth over 557 crore rupees in connection with the case against Mahira Infratech Private limited under the Prevention of Money Laundering Act. The attached assets includes seven immovable properties and fixed deposit receipts belonging to various companies. The agency initiated investigation on the basis of FIRs registered by the Gurugram Police against the company for cheating and forgery. The allegations involve the submission of forged documents, including fake bank guarantees to obtain licenses for external and internal development works. ED investigation revealed that the company siphoned off the funds by inflating construction costs through fake invoices from associated entities.

**<><>DIPENDRA/1608**

**SANJIO EP-I**
**28.06.2025**
**PM - SHUBHANSHU SHUKLA**

Prime Minister Narendra Modi today interacted with Group Captain Shubhanshu Shukla, who is aboard the International Space Station. On Wednesday, Axiom-4 mission, carrying Indian astronaut Shubhanshu Shukla was launched from Kennedy Space Centre in Florida, United States. Captain Shukla is the second Indian astronaut, who has travelled to space, four decades after Wing Commander Rakesh Sharma made the cosmic journey as part of a Soviet mission in 1984.

**<><>DIPENDRA/1757**

**GOVT – RAW:** The Union Government has appointed senior IPS officer Parag Jain as the next Secretary of the Research and Analysis Wing (RAW) for a term of two years. Jain, who is a 1989-batch IPS officer of the Punjab cadre, will succeed Ravi Sinha. The appointment committee of the cabinet has approved the appointment of Parag Jain.NSD 5

**MORTALITY RATE:** India has achieved a 78 per cent decline in under-five mortality rate surpassing global reduction of 61 per cent. As per United Nations Inter-agency group for child mortality estimation 2024 report, the Neonatal Mortality Rate has also declined by 70 per cent as compared to 54 per cent globally. Union Health Ministry said with continued focus on improving vaccine coverage, India has taken a proactive and inclusive approach to reach underserved populations. As a result of continued and intensified implementation of vaccination drives, India’s percentage of zero-dose children to total population has also declined from 0.11 per cent in 2023 to 0.06 per cent in 2024. NSD

**P V:** Chief Minister Revanth Reddy, his cabinet colleagues and other leaders paid rich tributes to former Prime Minister P V Narasimha Rao on his 104th birth anniversary. Revanth Reddy paid floral tributes to the portrait of Narasimha Rao at his residence in Jubilee Hills, an official release said. Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and other ministers visited 'PV Gyan Bhoomi' on Tank Bund Road Hyderabad and paid tributes to the departed leader. BJP MP Laxman, former MLC N Ramchander Rao, BJP spokesperson and Narasimha Rao's grandson N V

Subhash also offered tributes to the former Prime Minister. Accusing the Congress of "failing" to honour Narasimha Rao, Laxman said it was the NDA government led by Prime Minister Narendra Modi that recognised the former PM's stellar contributions by conferring Bharat Ratna award on him. BRS Working President K T Rama Rao said the former Prime Minister was a reformist, polyglot, poet and statesman. The previous BRS regime in Telangana honoured Narasimha Rao by naming the State's veterinary university and the popular Necklace Road in Hyderabad after him. DESK

**SANJIO EP-I 28-06-2025**

**VP-PREAMBLE**

Vice President Jagdeep Dhankhar today said that Preamble of any constitution is its soul and it is not changeable. He said, except India, no other Constitution’s Preamble has undergone change. Addressing a book release function in New Delhi, Mr Dhankhar said, Preamble is the basis on which the constitution has grown, but devastatingly, a change was effected at a time when people were virtually enslaved during emergency. Mr Dhankhar said, addition of words Socialist, Secular and integrity in the Preamble during the Emergency signal betrayal of the mindset of the framers of the Constitution. He said, it is nothing but belittling the civilizational wealth and knowledge of this country for thousands of years.

**(BYTE : VICE PRESIDENT)**

https://x.com/VPIndia/status/1938876252103799111

Highlighting the Contemporary relevance of Ambedkar’s messages, Mr Dhankhar stated, Dr B R Ambedkar lives in the hearts of people and his messages bear huge contemporaneous relevance for the countrymen.

**<><>ANUPAM/1558**